Vaccinate WA

# అన్ని వయసుల వారికి కోవిడ్-19 వ్యాక్సిన్ బూస్టర్ డోస్‌ల గురించి మార్గదర్శిని



మిమ్మల్ని, మీ వారిని తీవ్రమైన అనారోగ్యతల నుండి, హాస్పిటల్ పాలు అవ్వడం నుండి, ఇంకా కోవిడ్-19 ద్వారా మరణం నుండి కూడా రక్షించుకోవడానికి మీరు లేదా మీ పిల్లలు కోవిడ-19 వ్యాక్సిన్ యొక్క ప్రైమరీ సిరీస్ వేయించుకున్నారు. కోవిడ-19 వ్యాక్సిన్లు ప్రభావవంతంగా ఉన్నప్పటికీ వాటి సంరక్షణ ప్రభావం కొంతకాలానికి తగ్గిపోతున్నాయని అధ్యయనాలలో తేలింది.

***ఇప్పుడు, ఈ సంరక్షణను కొనసాగించడానికి బూస్టర్ డోస్ వేయించుకోవడమే అత్యంత ప్రభావవంతమైన విధానంగా కొనసాగుతుంది.***

మీరు గానీ మీ పిల్లలు గానీ కోవిడ్-19 యొక్క ఈ బూస్టర్ డోస్ వేయించుకోవడానికి అర్హులో కాదో తెలుసుకోవడానికి ఈ కింది చార్టును చూడండి.*

| | **ఎవరు వేయించుకోవచ్చు?** | **నేను బూస్టర్ మోతాదు ఎప్పుడు వేయించుకోవాలి?** | **నేను రెండవ బూస్టర్ తీసుకోవచ్చా?** | **ఏ బూస్టర్ వేయించుకోవాలి?** |
|---|---|---|---|---|
| మీరు.. ***Pfizer*** *వేయించుకొని ఉంటే* | పూర్తిస్థాయి వ్యాక్సిన్ పొందడానికి **5 ఏళ్లపైన** వయసుగల వాళ్ళందరూ బూస్టర్ మోతాదు తీసుకోవాలి. | Pfizer ప్రైమరీ సిరీస్ వాక్సిన్ వేసుకున్న కనీసం **5 నెలలకు** వేయించుకోవాలి. | 50 ఏళ్ల పైన వయసున్న వారందరూ 1వ బూస్టర్ తీసుకున్న కనీసం **4 నెలల** తర్వాత 2వ బూస్టర్ మోతాదు తీసుకోవాలి. | **18 ఏళ్ల పైన** వయసుగల వాళ్ళు ఏ mRNA కోవిడ్ - 19 వ్యాక్సిన్ బూస్టర్ మోతాదైనా తీసుకోవచ్చు. **5–17 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు** Pfizer బూస్టర్ **వేయించుకోవాలి.** |
| మీరు.. ***Moderna*** *వేయించుకొని ఉంటే* | పూర్తిస్థాయి వ్యాక్సిన్ పొందడానికి **18 ఏళ్లపైన** వయసుగల పెద్దలు బూస్టర్ డోస్ తీసుకోవాలి. | Moderna ప్రైమరీ సిరిస్ పూర్తి చేసిన కనీసం **5 నెలలకు.** | 50 ఏళ్ల పైన వయసున్న వారందరూ 1వ బూస్టర్ తీసుకున్న కనీసం **4 నెలల** తర్వాత 2వ బూస్టర్ డోస్ తీసుకోవాలి. | ఏదైనా mRNA కోవిడ్-19 వ్యాక్సిన్ యొక్క బూస్టర్ మోతాదు. |
| మీరు.. ***Johnson & Johnson*** *వేయించుకొని ఉంటే* | పూర్తిస్థాయి వ్యాక్సిన్ పొందడానికి **18 ఏళ్ల** పైన వయసుగల పెద్దలు బూస్టర్ మోతాదు తీసుకోవాలి. | J&J ప్రైమరీ సిరీస్ పూర్తి చేసిన కనీసం **2 నెలలకు.** | 50 ఏళ్ల పైన వయసులో ఉండి, ప్రైమరీ డోస్‌గా, మొదటి బూస్టర్‌గా J&J తీసుకొని ఉంటే, 1వ బూస్టర్ వేసుకున్న తర్వాత కనీసం **4 నెలలకి** 2వ బూస్టర్ డోస్ తీసుకోవాలి. | 1వ బూస్టర్‌గా J&J కాక మరేదైనా mRNA వ్యాక్సిన్‌ని బూస్టర్ డోస్‌గా తీసుకుంటే మంచిది. 2వ బూస్టర్ ఏదైనా mRNA కోవిడ్-19 వ్యాక్సిన్ అయి ఉండాలి. |
| మీరు.. ***Novavax*** *వేయించుకొని ఉంటే* | ఒకవేళ మీరు మీ ప్రైమరీ సిరీస్ కోసం Novavaxని పొందినట్లయితే, ఈ సమయంలో ఏదైనా బ్రాండ్కు చెందిన బూస్టర్ మోతాదు పొందడానికి మీరు అర్హులు కారు. | | | |

*మీకు రోగనిరోధక శక్తి ఓ మోస్తరుగా, లేదా చాలా ఎ క్కువగా దెబ్బతిని ఉంటేమార్గదర్శకాలు మరోలా ఉంటాయి.*

*ఈ మధ్యనే SARS-CoV-2 ఇన్ఫెక్షన్ బారిన పడిన వాళ్ళు ***వారి మొదటి లేదా రెండవ కోవిడ్-19 వ్యాక్సిన్ బూస్టర్ మోతాదును రోగలక్షణాలు కనిపించినప్పటి నుండి లేదా టెస్ట్‌లో పాజిటివ్ వచ్చినప్పటి నుండి 3 నెలల వరకు వాయిదా వేయడాన్ని పరిగణించవచ్చు (ఇన్ఫెక్షన్ లక్షణాలు లేకపోయినట్లయితే).*** ఇన్ఫెక్షన్‌కు వ్యాక్సిన్‌కు మధ్య ఉండే సమయం పెరిగితే అది వ్యాక్సిన్‌కు రోగ నిరోధక స్పందనను పెంచవచ్చని ***అధ్యయనాలలో తేలింది*** (ఇంగ్లీష్‌లో). అలాగే, ఇన్‌ఫెక్షన్ అయిన కొన్ని వారాల నుండి నెలల వరకు రీఇన్‌ఫెక్షన్ రిస్క్ తగ్గినట్టు గమనించారు. ఇన్‌ఫెక్షన్ తర్వాత బూస్టర్ డోస్ తీసుకోవడం ఆలస్యం చేయాలో వద్దో నిర్ణయించుకునేటప్పుడు కోవిడ్-19 ***తీవ్రమైన వ్యాధి*** (ఇంగ్లీష్‌లో), ***కోవిడ్-19 సామాజిక స్థాయి*** (ఇంగ్లీష్‌లో) లేదా ప్రాబల్యంగా ఉన్న SARS-CoV-2 స్ట్రెయిన్ లక్షణాలు వంటి కారకాలను పరిశీలించాలి.

# కోవిడ్-19 వ్యాక్సిన్ బూస్టర్ డోస్‌ల గురించి తరచుగా అడిగే ప్రశ్నలు

## బూస్టర్ డోస్‌లు ఎందుకు ముఖ్యమైనవి?

బూస్టర్ డోస్‌లు ఈ వ్యాధి తీవ్ర రూపం నుండి నిరంతర రక్షణను అందించడంలో సహాయపడతాయి. బూస్టర్ మోతాదులు గతంలో తీవ్రమైన COVID-19కి ఎక్కువ ప్రమాదం ఉన్న జనాభాకు మాత్రమే సిఫార్సు చేయబడ్డాయి, అయితే COVID-19 అనారోగ్యం నుండి రక్షణను పెంచడంలో సహాయపడటానికి Pfizer ప్రైమరీ సిరీస్‌ను పొందిన 5 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని చేర్చడానికి సిఫార్సు చేయబడింది. రోగనిరోధక శక్తి ఓ మోస్తరుగా లేదా తీవ్రంగా దెబ్బతిన్న వారికి, రోగనిరోధక శక్తి పెరుగుదలకు అదనపు మోతాదులు అవసరం కావచ్చు. ప్రత్యేకించి యునైటెడ్ స్టేట్స్‌లో వ్యాప్తి చెందే వేరియెంట్‌లు అధికం కావడం, కోవిడ్-19 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇది చాలా ముఖ్యం.

## బూస్టర్ డోస్‌లు అవసరమవుతున్నాయంటే, వ్యాక్సిన్‌లు పనిచేయడం లేదని అర్థమా?

లేదు. ప్రస్తుతం యు.ఎస్.లో మనకు లభిస్తున్న కోవిడ్-19 వ్యాక్సిన్ లు తీవ్రమైన అస్వస్థత, ఆసుపత్రిలో చేరడం వంటివాటిని నిరోధించడం, మరణం రాకుండా కాపాడటమే కాకుండా మరిన్ని వేరియెంట్‌ల నుండి బాగా పనిచేస్తున్నాయి. అయితే, మరీ ముఖ్యంగా హై రిస్క్ ఉండేవారిలో తేలికపాటి నుంచి ఒక మాదిరి తీవ్రత గల కోవిడ్-19 వ్యాధి నుండి రక్షణ తగ్గినట్లుగా ప్రజారోగ్య నిపుణులు గమనించారు.

## వ్యాక్సిన్ అపాయింట్‌మెంట్ సమయంలో ఏమి తీసుకొని రావాలి?

మీరు రెండు డోస్‌ల వ్యాక్సిన్ సీరిస్ తీసుకున్నట్లుగా ప్రొవైడర్ మొదట తెలుసుకోవడం కోసం మీ బూస్టర్ అపాయింట్‌మెంట్ సమయంలో *మీ/మీ పిల్లల వ్యాక్సినేషన్ కార్డులు తీసుకురండి*. మీ కార్డు పోయి ఉంటే, ప్రొవైడర్ మీ రికార్డ్‌ని చూడవచ్చు.

## అదనపు వ్యాక్సిన్ డోస్‌కి బూస్టర్ డోస్‌కి తేడా ఏమిటి?

2-మోతాదుల mRNA వ్యాక్సిన్ సిరీస్ (Pfizer లేదా Moderna) తీసుకున్నప్పటికీ, తగినంత రోగనిరోధకత లేనివారికి మరొక డోస్ ఇస్తారు.

ప్రైమరీ వ్యాక్సిన్ సిరీస్ తరువాత రోగనిరోధక శక్తి కాలక్రమేణా క్షీణించినప్పుడు దానిని పునరుద్ధరించడానికి బూస్టర్ డోస్ ఇస్తారు.

## ఏ బ్రాండ్ బూస్టర్ డోస్ తీసుకుంటున్నాము అనే దానిపై ఆధారపడి ఏదైనా వ్యత్యాసం ఉంటుందా?

మీరు 18 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నట్లయితే మరియు మీ ప్రాథమిక శ్రేణి కోసం Johnson & Johnson లేదా రెండు మోతాదుల mRNA వ్యాక్సిన్ అందుకున్నారు. మీరు ప్రాథమిక సిరీస్ కోసం పొందిన వ్యాక్సిన్ కంటే బూస్టర్ డోస్ కోసం వేరొక వ్యాక్సిన్ని పొందవచ్చు. లేటెస్ట్ డేటాను (Moderna, Johnson & Johnson, మిక్స్ అండ్ మ్యాచ్ బూస్టర్‌లు) జాగ్రత్తగా సమీక్షించి, బూస్టర్ షాట్ గురించి విస్తృతమైన చర్చలు చేసిన తరువాత Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డీసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) ఈ నిర్ణయం తీసుకుంది. Novavaxకు ప్రస్తుతం సిఫారసు చేయబడ్డ బూస్టర్ లేదు, అలాగే ఇతర కోవిడ్-19 వ్యాక్సిన్‌లతో కలపరాదు లేదా జతచేయరాదు. ***17 ఏళ్లు మరియు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు Pfizer ప్రైమరీ సిరీస్‌ను పొందినట్లయితే మాత్రమే బూస్టర్ మోతాదు కోసం Pfizer వ్యాక్సిన్‌ను పొందవచ్చు.***

## ఒకరిని పూర్తిగా వ్యాక్సిన్ వేయించుకున్నట్లు ఎప్పుడు పరిగణించవచ్చు?

మీరు గానీ మీ పిల్లలు గానీ కోవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రైమరీ సిరిస్‌లో సిఫారసు చేసిన అన్ని డోస్‌లను తీసుకున్న తరువాత 2 వారాలకు **పూర్తిగా వ్యాక్సిన్ పొందినట్లు** పరిగణించబడతారు.

ప్రైమరీ సిరిస్‌లో సిఫారసు చేసిన అన్ని డోస్‌లను, అర్హత కలిగి ఉన్నప్పుడు *సిఫారసు చేసిన అన్ని బూస్టర్ డోస్‌లను* (ఇంగ్లీష్‌లో) తీసుకున్నట్లయితే, కోవిడ్-19 వ్యాక్సినేషన్ విషయంలో **పూర్తి స్థాయి వ్యాక్సిన్ పొందినట్లు** పరిగణించబడతారు.

## ఫ్లూ వంటి ఇతర వ్యాక్సిన్లతో పాటు బూస్టర్ తీసుకోవచ్చా?

అవును. మీరు గానీ మీ పిల్లలు గానీ వేరే వ్యాక్సిన్‌లు తీసుకునే సమయంలోనే కోవిడ్-19 వ్యాక్సిన్‌ని కూడా తీసుకోవచ్చు. మీరు మీ బిడ్డకు *స్కూల్లో అవసరమైన వ్యాక్సినేషన్‌లు* (ఇంగ్లీష్‌లో) లేదా ఇతర సిఫారసు చేసిన వ్యాక్సిన్‌లను కోవిడ్-19 వ్యాక్సినేషన్ నుంచి విడిగా షెడ్యూల్ చేయాల్సిన అవసరం లేదు. సిఫార్సు చేసిన అన్ని వ్యాక్సిన్‌లను మీకు, మీ పిల్లలకు వేయించడానికి మీకున్న మరో అవకాశం కోవిడ్-19 వ్యాక్సిన్ అపాయింట్‌మెంట్.

**ఇంకా సందేహాలున్నాయా? సందర్శించండి:**

***doh.wa.gov/covidbooster***

Washington State Department of Health

DOH 825-039 July 2022 Telugu

ఈ పత్రాన్ని మరొక ఆకృతిలో అభ్యర్థించడానికి, 1-800-525-0127కు సంప్రదించండి. చెవిటితనం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.